13న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేలా

విశాలాంధ్ర-సబ్బవరం : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో ఈ నెల 13న జవహర్ నాలెడ్జ్ సెంటర్ (జేకేసీ) ఆధ్వర్యంలో జాబ్ మేళా జరుగుతుందని ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సీతాలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నక్కపల్లి మండలంలో హెటెరో డ్రగ్స్ కంపెనీ, అచ్యుతాపురం ఎస్ఈజడ్లోని యోకొహామా టైర్స్ కంపెనీలో 400 ఉద్యోగాలకు ఆయా సంస్థల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. ఆసక్తి వున్న నిరుద్యోగ యువతీయువకులు బయోడేటాతో జాబ్ మేళాకు హాజరు కావాలని సూచించారు. హెటెరో కంపెనీలో పనిచేసేందుకు (మేల్) ఎంఎస్సీ/ బీఎస్సీ కెమిస్ట్రీ, బీకాం కంప్యూటర్స్/జనరల్, ఇంటర్ ఎంపీసీ/బైపీసీ, ఐటీఐ ఫిట్టర్ అర్హతల్లో ఏదో ఒకటి కలిగి ఉండాలన్నారు. వార్షిక జీతం రూ.2.56 లక్షల నుంచి రూ.2.92 లక్షల వరకు వుంటుందన్నారు. యోకొహామా టైర్స్ కంపెనీలో పని చేసేందుకు (ఫిమేల్) డిప్లొమా/ఐటీఐ/ ఏదైనా డిగ్రీ అర్హులన్నారు. వార్షిక జీతం రూ.2 లక్షలు వుంటుందని, మరిన్ని వివరాల కోసం 81432 77610 నంబర్కు ఫోన్ చేసి సంప్రదించాలని ఆమె సూచించారు.

సుమారు రూ. 25 లక్షల గంజాయి స్వాధీనం

నలుగురు నిందితులు అరెస్ట్
ఎస్పీ తుహిన్ సిన్హా

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: జిల్లాలోని మాకవరపాలెం పోలీసులు పైడిపాల జంక్షన్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న బొలెరో వ్యాన్ ను, 3 మోటార్ సైకిల్ ను వెంబడించి నలుగురు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి సుమారు రూ.25,75,000/- విలువ గల 515 కేజీల గంజాయి, ఒక బొలెరో వ్యాన్, మూడు మోటార్ సైకిల్స్, 4 సెల్ ఫోన్ లను, వ్యాన్ రికార్డ్స్ ను మధ్యవర్తులు సమక్షంలో స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పి తుహిన్ సిన్హా తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన కేసు వివరాలను వెల్లడించారు. మంగమంగళవారం రాబడిన ఖచ్చితమైన సమాచారం మేరకు, నర్సీపట్నం రూరల్ సిఐ ఎల్.రేవతమ్మ, మాకవరపాలెం ఎస్సై పి.దామోదర్ నాయుడు సిబ్బంది మధ్యవర్తుల సమక్షములో పైడిపాల జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీలు చేయు చుండగా ఏపీ 02 టీసీ 1400 నెంబర్ గల బొలెరో వ్యాన్, మూడు మోటార్ సైకిల్ నెం. 1) ఏపీ 31 ఎఫ్ జెడ్ 1282, 2.) ఏపీ 05 వీఎక్స్ 4664, 3) ఏపీ 39 సిజెడ్ 1558 నెంబర్ లు గల వాహనములు నర్సీపట్నం వైపు వస్తుండగా, పోలీస్ సిబ్బంది సదరు వాహనాలను ఆపగా, వ్యాను , బైక్ ల పైన ఉన్న ఆసాములు వారి వాహనములు ఆపి పారి పోవు చుండగా, ఎస్సై మాకవరపాలెం, సిబ్బంది సదరు వ్యక్తులు ను పట్టుకొని, వారి వివరములు అడుగగా, నూతిబంద, (చింతపల్లి). పాడువ,(కోరాపుట్, ఒడిశా)మాకవరపాలెం, రోలుగుంట మండలం. కృష్ణాపురం, నర్సీపట్నం చెందిన వారిగా చెప్పి నారు, మీరు ఎందుకు పోలీస్లను చూసి పారి పోవుచున్నారు అని అడుగగా, వ్యాను లో 515 కేజీల గంజాయి ఉన్నది అని, అందుకే పోలీస్ వారిని చూసి పారిపోవుచున్నాము అని చెప్పినారు. అంతట పోలీస్ సిబ్బంది మధ్యవర్తుల సమక్షములో సదరు బొలెరో వ్యాను ను పరిశీలించగా సదరు వ్యాను వెనుక వైపు 22 ప్లాస్టిక్ గోనె సంచులలో గంజాయి ఉన్నది, బొలెరో వ్యాను డాష్ బోర్డు లో నగదు రూ.1,500/-, 01 సెల్ ఫోన్, వ్యాను రికార్డు లు ఉన్నవి. మరియు మూడు మోటార్ సైకిల్స్ టాంక్ కవర్లో మూడు సెల్ ఫోన్లు ఉన్నవి. అంతట పోలీస్ వారు నలుగురు నిందితులను, 515 కేజీల గంజాయి, ఒక వ్యాను, మూడు మోటార్ సైకిల్ను, నాలుగు సెల్ ఫోన్లతో పాటు వ్యాను రికార్డులను, మధ్యవర్తుల సమక్షములో వసపరచుకోవడమైనది. ఏ 1అనే వ్యక్తి ఏ 2దగ్గరకు చింతపల్లి మండలం, నూతిబంద గ్రామము వెళ్లి అతనికి రూ.2,50,000/- ఇచ్చి తనకు 515 కేజీలు గంజాయి కావాలి అని చెప్పి ఒక కేజీ రూ.5,000/- చొప్పున రూ.25 లక్షల 75 వేలు కు బేరం ఆడుకొని రెండు లక్షల 50 వేలు అడ్వాన్స్ ఇచ్చాడు. ఏ 2అనే వ్యక్తీ, ఏ 4పాడువ, కోరాపుట్, ఏ 5లువ్వసింగి, జి.మాడుగుల, ఏ 6గుర్రాల పనుకు గ్రామం, ఒరిస్సా, ఏ 7, లువ్వసింగి గ్రామం, జి.మాడుగుల, ఏ 8, తామరపల్లి గ్రామం, చింతపల్లి. అను వ్యక్తులను అనుసంధానం చేసుకొని ఒరిస్సా బోర్డర్ లో కిల్లంకోట గ్రామము నుండి 30 కి.మీ దూరంలో ఉన్న గుర్రాల పనుకు గ్రామం లో 515 కేజీ ల గంజాయిని ఏర్పాటు చేసుకొని, సొంత రవాణా ఈనెల 10 దన అంజలి శనివారము గ్రామం చేరినారు. తరువాత ఏ 2, ఏ 8లు 10 వ తేది సాయంత్రం నర్సీపట్నం వచ్చి ఏ 1ను కలిసినారు, వీరిద్దరికి ఏ 1తన యొక్క బొలెరో వ్యాన్ ఇచ్చినాడు, అంజలి శనివారము గ్రామం నుండి ఏ 4, ఏ 5, ఏ 6, ఏ 7 అను వార్లు మోత , గుర్రాల ద్వారా అంజలి శనివారం గ్రామము, పాలమామిడి గ్రామల మీదుగా రాత్రి 03.00గంటలకు బయలు దేరి, 11వ తేది తెల్లవారే సరికి రోలుగుంట మండలములో ఉన్న నిండిగుండ గ్రామమము చెరువు వద్దకు చేరుకున్నారు.

ఏ2 డ్రైవింగ్ చేస్తూ ఏ 1, ఏ 4 అను వార్లను, వ్యానులో ఎక్కించుకొని ఈ దినం 09.00గంటలకు బయలుదేరి వస్తున్నారు, అడ్వాన్సు పైలట్ ఏ 9, మెయిన్ పైలట్ ఏ 3, ఏ 8, వెనుక పైలట్ ఏ 10, నిండికొండ నుండి వస్తుండగా మాకవరపాలెం మండలం, పైడిపాల జంక్షన్ పోలీస్ తనిఖీలు చూసి పారిపోవుచుండగా నలుగురూ పట్టుబడ్డారు. ఏ 9 నక్కపల్లిలో ఉన్నాడు.

నలుగురు నిందితుల కథనం ప్రకారం ఏ2 వ్యాన్లో తాళ్లపాలెం వరకు వెళ్లి బండిని, సరుకు ని ఏ 1, ఏ3 లకి ఇచ్చి వెనుకకి వచ్చుటకు గాను మాట్లాడుకున్నారు. మిగతా డబ్బును తాళ్లపాలెం దగ్గర చెల్లిస్తాము అని చెప్పాడు. ఏ 1 గంజాయిని ఢిల్లీ తీసుకొని వెళ్తాను అని తెలియచేసినాడు. ఈకేసులో పరారీలో ఉన్న నిందితులను గురించి దర్యాప్తు బృందాలు గాలిస్తున్నారు.

పై కేసులో సమాచారం సేకరించి గంజాయి పట్టుకున్న సిబ్బందిని నర్సీపట్నం డీఎస్పీ పోతురెడ్డి శ్రీనివాసరావు, ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, ఎస్.బి ఇన్స్పెక్టర్ బాల సూర్యరావు, నర్సీపట్నం రూరల్ సి.ఐ ఎల్.రేవతమ్మ, మాకవరపాలెం ఎస్సై దామోదర్ నాయుడు, నాతవరం ఎస్సై సిహెచ్.భీమరాజు, మాకవరపాలెం మాకవరపాలెం హెచ్.సి డి.నరసింగరావు, పి.సిలు సి.హెచ్ రామకృష్ణ, ఏ.సంతోష్ కుమార్, హెచ్.జి ఎల్.గంగరాజు ఐటి కోర్ టీమ్ మూర్తి అనకాపల్లి ఎస్పీ గారు అభినందించి ప్రశంసా పత్రం అందజేశారు. మీడియా సమావేశంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, శ్రీ ఎల్.మోహన్ రావు పాల్గొన్నారు.

రైతులు ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు కావాలి

జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రావు

విశాలాంధ్ర-కే.కోటపాడు: వ్యవసాయ భూములు కలిగిన ప్రతి ఒక్కరూ ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి బి మోహన్ రావు తెలిపారు. మంగళవారం ఈ మండలం మేడిచెర్ల గ్రామంలో రైతులకు ఫార్మర్ రిజిస్ట్రీపై అవగాహన కలిగించారు. ఆధార్ తరహాలో ప్రత్యేక నెంబర్ ప్రతి రైతులకు అందించడం జరుగుతుందని , వారికి మాత్రమే ప్రభుత్వం కల్పించిన అన్ని రకాల సేవలు అందుతాయి అన్నారు. పీఎం కిసాన్ ఆర్థిక సహాయం అందాలంటే ఫార్మర్ రిజిస్టర్ చేయించుకోవాలన్నారు. ఇప్పటివరకు ఈమండలంలో 500 మంది రైతులు నమోదు చేయించుకున్నారని, మిగిలిన వారు ఈ నెలాఖరులోగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమములో మండల వ్యవసాయాధికారి సోమ శేఖర్ రైతులు ముదునూరు అచ్యుతరామ రాజు, సిరికి అప్పలనాయుడు, భూమిరెడ్డి నాగేశ్వర రావు, బొడ్డు బోసు, ఏఈఓలు లైలా, ప్రియాంక , విపిఏలు హరీష్ దొర సుదీర్, విహెచ్ఏలు శిల్ప, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లి : మండలం లో వున్న రైతులు అందరూ ప్రత్యేక గుర్తింపు కోసం ఆర్ ఏస్ కే లో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ సూచించారు. మండలం లో సుమారు 12750 పి ఎం కిసాన్ లబ్ధి దారులు ఉన్నాయని,ఇప్పటి వరకు 18విడతలు ద్వారా అందుకున్నారని, తదుపరి 19వ విడత చేకురాలి అంటే ఈ గుర్తింపు కార్డు ఉండాల్సిందేనని నమోదు సందర్భంగా రైతులకు తెలియజేశారు. కావునా రైతులు అందరూ నమోదు చేసుకోవాల్సింది గా కోరారు . ఇందుకు అనుగుణము గా ఆర్ ఏస్ కే సిబ్బంది కి సూచించారు . అన్నారు.ఇందులో భాగము గా ఆర్ ఏస్ కే సిబ్బంది రైతులకు ఫార్మర్ రిజిస్ట్రీ లో నమోదు చేస్తున్నారు.వాటిని వివిధ ఆర్ ఎస్ కె లలో నమోదు ప్రక్రియ నీ ముందుగా పర్యేక్షించారు. రైతులు అందరికీ త్వరిత గతిన పూర్తి చేయాలని ఆ విధంగా సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్ర్యమంలో ఆర్ ఎస్ కె సిబ్బంది , రైతులు పాల్గొన్నారు.

కాశీ నుండి మరో మార్గం గుండా కాశీకి ఓనర్ స్పీడ్ స్కేటింగ్ ద్వారా ప్రయాణం

- ఒరిస్సాకి చెందిన సోనీ

విశాలాంధ్ర-యలమంచిలి : ఒరిస్సాకి చెందిన రాష్ట్రీయ స్వయంసేవక్ పరివార్ మహిళ సోనీ రోలింగ్ స్కేటింగ్ చేసుకుంటూ జనవరి 25 కాశీలో బయలుదేరి ఒరిస్సా ఆంధ్ర తెలంగాణ మీదుగా మళ్లా కాశీ చేరుకునేందుకు మంగళవారం ఉదయం తన ప్రయాణం యలమంచిలి పట్నం చేరుకుంది. ఈ సందర్భంగా సోనీ మాట్లాడుతూ హిందూ సనాతన ధర్మాన్ని చాటి చెబుతూ ఈ రోలింగ్ స్కేటింగ్ ద్వారా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ సాధించాలని తపనతో కానీ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నానని వారణాసికి చెందిన క్రీడా కళాభారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న తన ప్రయాణంలో 500 నగరాలు, 10,000 గ్రామాలు,10550 కిలోమీటర్లు విస్తరించి ఉన్న ఈ పురాణ యాత్రలో మధ్య మధ్యలో ప్రధాన కూడలి వద్ద పదివేలు మొక్కలు నాటే కార్యక్రమం కూడా జరుగుతుందన్నారు. జనవరి 20న ప్రారంభించడం జరిగిందని ముగింపు మే 12కి పూర్తి చేస్తానని అన్నారు. యలమంచిలి పథకంలో సోనీ బృందానికి రాష్ట్రీయ స్వయంసేవక్ కార్యకర్తలు పలక రామస్వామి తదితరులు ఆహ్వానించి అల్పాహారం అందజేశారు. అనంతరం అనే రూలింగ్ స్టేట్మెంట్ ప్రయాణం ప్రారంభించారు.

సంతూర్ ఉమెన్ స్కాలర్ షిప్‌కు 22 మంది విద్యార్థినులు ఎంపిక

విశాలాంధ్ర-నక్కపల్లి : సంతూర్ ఉమెన్ స్కాలర్షిప్ (2024-25) కార్యక్రమం లో భాగంగా నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న 22 మంది విద్యార్థినులు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ డా ఎం. శివయ్య మంగళవారం తెలిపారు. వీరికి ఒక్కొక్కరికి 24 వేలు చొప్పున వారి యొక్క వ్యక్తిగత బ్యాంక్ ఖాతాలో జమవడం జరిగిందని , ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఇదొక గొప్ప అవకాశం అని తెలియజేశారు. ఈ స్కాలర్షిప్ కోసం పనిచేసిన అధ్యాపకులు వెంకటేశ్వరరావు, గణేష్ లను ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, ఇతరులు పాల్గొన్నారు.

మాఘ పౌర్ణమి సముద్ర స్నానాలకు ఏర్పాట్లు చేయాలి : కలెక్టరు విజయకృష్ణన్

విశాలాంధ్ర-అనకాపల్లి కలెక్టరేట్ : ఈ నెల 12వ తేదీన మాఘ పౌర్ణమి పండుగ పురస్కరించుకొని జిల్లాలో ప్రజలు పుణ్యస్నానాలు చేసే ప్రదేశాలలో ప్రజలకు అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. మాఘ పౌర్ణమి ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టరు మాట్లాడుతూ ఈనెల 12వ తేదీన బుధవారం మాఘ పౌర్ణమి పండుగ సంధర్భంగా అచ్యుతాపురం మండలంలోని పూడిమడక, తంతడి గ్రామాలు, పరవాడ మండలంలోని తిక్కవానిపాలెం గ్రామం, ముత్యాలమ్మపాలెం గ్రామం, ఎస్.రాయవరం మండలంలోని రేవుపోలవరం గ్రామం, పాయకరావు పేట మండలంలోని పెంటకోట గ్రామం లలో పెద్ద సంఖ్యలో భక్తులు సముద్ర తీరాలలో పవిత్ర స్నానాలు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులకు ప్రమాదాలు జరుగకుండా రక్షణ ఏర్పాట్లు, మౌళిక సదుపాయలు, రవాణా, వైద్య సౌకర్యాలను జిల్లా యంత్రాంగం ఏర్పాటుచేయాలని తెలిపారు. భక్తులు స్నానం చేసేటప్పుడు సముద్రంలోకి లోతుగా వెళ్లకుండా సముద్రంలో దాదాపు దూరం వరకు స్తంభాలతో ఫిషింగ్ నెట్ బారికేడ్లను ఏర్పాటు చేయాలని, మహిళలు తడి బట్టలు మార్చుకోవడానికి తాత్కాలిక షెడ్లు, సరైన లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఈతగాళ్లకు నియమించాలని వారికి గుర్తింపు జాకెట్లు/డ్రెస్ కోడ్ అందించాలని, పోలీస్ రక్షణ మరియు పార్కింగ్, ట్రాఫిక్ క్లియరెన్స్కు సిబ్బందిని నియమించాలని తెలిపారు. ఎక్కువ సంఖ్యలో భక్తులు హాజరవుతున్నందున అవాంచనీయ సంఘటనలు జరుగకుండా సిబ్బంది అప్రమత్తతతో ఉండాలని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచాలని, ప్రజలను అప్రమత్తం చేయడానికి సరైన ప్రకటనల కోసం పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. భక్తులకు తాగునీటి సౌకర్యం, ఆరోగ్య శాఖ ద్వారా వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని, పారిశుధ్య నిర్వహణకు పంచాయతీ సిబ్బందిని నియమించాలని తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో సేవలందించుటకు అంబులెన్సును సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. సంబంధిత మండలాల తహశీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని, పర్యవేక్షణ, సమన్వయం కోసం బాధ్యులైన అధికారులను నియమించాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు.

రేవుపోలవరంలో పర్యటించిన ఆర్డీవో, డీఎస్పీ

విశాలాంధ్ర-యస్.రాయవరం : సముద్ర తీర ప్రాంతమైన రేవు పోలవరం గ్రామంలో నర్సీపట్నం ఆర్డిఓ వీవి రమణ, డిఎస్పి పోతిరెడ్డి శ్రీనివాసరావు పర్యటించారు. జాతర సందర్భంగా ఏర్పాట్లు సంబంధించి పరిశీలించడానికి నర్సీపట్నం ఆర్డిఓతో పాటు డిఎస్పి ఆధ్వర్యంలో అధికారులు పర్యటించి చేసిన ఏర్పాట్లను మంగళవారం పరిశీలించిన అనంతరము పలు సూచనలు చేశారు. బుధవారం పుణ్యస్నానాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు వైద్య శిబిరము త్రాగునీరు గజ ఈతగాళ్లు లను ఏర్పాటు చేసినట్లు డి.ఎస్.పి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జె రమేష్ బాబు, సీఐ ఎల్ .రామకృష్ణ ,ఎంపీడీవో సత్యనారాయణ, ఎస్సై విభూషణ్ రావు సర్పంచ్ మల్లె లోవరాజు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అమలకంటి అబద్ధం, టిడిపి సీనియర్ నాయకులు ఎన్. వెంకట్రాజు, గుర్రం రామకృష్ణ, కొవిరి బంగారి ,కోడా లోవరాజు, అడవి రాజు తదితరులు పాల్గొన్నారు. అడ్డరోడ్ సర్కిల్ కార్యాలయంలో బందోబస్తుకు వచ్చిన సిబ్బందికి సిఐలు రామకృష్ణ ,కుమారస్వామి పలు సూచనలు చేశారు.

గోవాడ సుగర్స్ కార్మికులు, కర్షకుల సమస్యలపై కూటమి నేతల మొసలి కన్నీరు

ఇది మరో సవతి తల్లి ప్రేమా..?

విశాలాంధ్ర-చోడవరం : సహకార రంగంలో అత్యుత్తమ అవార్డులు పొందిన గోవాడ సుగర్స్ లో కార్మికులు కర్షకుల సమస్యల పట్ల కూటమి నాయకులు (రాజులు) మొసలి కన్నీళ్లు కారుస్తూ, కార్మికులు కర్షకులను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి.వెంకన్న తెలిపారు. గోవాడ సుగర్స్ కష్టనష్టాలు పరిస్థితులపై మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. చెరకు రైతులు పరిస్థితి రోజు రోజుకు అధ్వాన్నంగా తయారవుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. కష్టాల్లో ఉన్న రైతులను, కార్మిలను ఆదుకోవసింది పోయి అధికారంలో ఉన్న కూటమి నాయుకులే సమస్యలు పట్ల మొసలి కన్నీరు కారుస్తూ ఉద్యమాలు చేపాడుతామని రైతులను మభ్యపెట్టి, మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన చెందారు. ఎన్నికలు హామీల్లో అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సిఎం రమేష్ జిల్లా లోని అన్ని ఘుగర్ ప్యాక్టరిలను ఆదునీకరిస్తామని, పూర్వ వైభవం తీసుసు వస్తామని, రైతు ఓట్లు తో గెలిచి ఇప్పుడు నోటికి స్టీక్టర్ అంటించుకున్నారని విమర్శించారు. కూటమిలో భాగస్వామ్య పక్ష మైన చోడవరం జనసేన ఇన్చార్జి పి.వి.యస్.ఎన్ రాజు రైతులను మరోసారి మోసం చేయాలని చూస్తు న్నారని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ద్రుష్టికి ఘుగర్ ప్యాక్టరి సమస్యలు తీసుకోని వెళ్లి పరిష్కారం చేస్తామని, పవన్ కల్యాణ్ కు సమస్యలు తెలియజేసినట్లు పవన్ కల్యాణ్ సానుకూలంగా స్పందించినట్లు ప్రకటనలు చేసి, ఇప్పుడు రైతులు సమస్యలు పరిష్కరించాలని లేదంటే ఉద్యమాలు చేస్తామని ప్రకటనలు చేస్తున్నారని తెలిపారు. మరోవైపు బిజెపి బాగస్వామ్య పక్ష రైతు సంఘాలు ఘుగర్ ప్యాక్టరిను ఆదుకోవాలని రైతులకు న్యాయం చేయాలని ప్రకటనలు చేస్తున్నారని తెలిపారు. అంటే అదికారంలో ఉన్నది ఎవరు! ఉద్యమాలు చేస్తున్నది ఎవరు? పరిష్కారం చేయవలసింది ఎవ్వరు? అని ప్రశ్నించారు? రైతులు అమాయకత్వాన్ని అసారగా తీసుకోని రైతులను మోసం చేయాలని కూటమి నాయకులు ప్రయత్నం చూస్తున్నారని తెలిపారు. రైతులు, వారి సమస్యలు అన్న ప్రభుత్వానికి లెక్కె లేదన్నారు. ఇప్పటికైనా కూటమి నాయకులు నాటకాలు కట్టి పెట్టి రైతు కార్మికులు సమస్యలు పరిష్కరించాలని రైతులకు ఇచ్చిన హమి ప్రకారం ప్రాక్టరిని ఆదునీకరించి, పూర్వ వైభవం తీసుకు రావాలని లేదంటే రైతులు అగ్రహనికి గురికాక తప్పదని హెచ్చరించారు.

కొలతల ప్రకారం కూలీలు పనిచేయాలి

విశాలాంధ్ర-కోటవురట్ల : ఉపాధి కూలీలు ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం పని చేస్తే పూర్తిస్థాయి వేతనాలు పొందగలరని టెక్నికల్ అసిస్టెంట్ నాయుడుఅన్నారు. కైలాసపట్టణంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. కూలీల వద్దకు వెళ్లి కూలీలు చేస్తున్న కందకాలు పనుల నాణ్యతను తనిఖీ చేశారు. అనంతరం కూలీలతో మాట్లాడరు. ప్రతి ఒక్కరు ఉదయం 6 గంటలకే పనులు ప్రారంభించి కొలతల ప్రకారం పనులను పూర్తిచేస్తే ప్రతి ఒక్కరు రోజుకి రూ 300 వేతన రూపంలో పొందగలరు అన్నారు. ప్రతి 50 మందికి ఒక మేటిని నియమించుకోవాలన్నారు మేట బాధ్యతగా కూలీలు చేత కొలతల ప్రకారం పని చేయించాలన్నారు. కూలీలకు పని కల్పించవలసిన బాధ్యత మేటుదే అని అన్నారు. ప్రైవేట్ కంపెనీలకు వెళ్లిన వారు, ఒకరు వంతు ఒకరు పని చేయకూడదన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఫీల్ అసిస్టెంట్ ఎస్. జ్యోతి, మేట్లు మాణిక్యాలరావు, ప్రియాంక, దుర్గ, శ్రీను, పార్వతి, లోవతల్లి కూలీలు పాల్గొన్నారు.

వైయస్ జగన్మోహన్ రెడ్డితో మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్ భేటీ

విశాలాంధ్ర-సబ్బవరం : మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డితో తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మంగళవారం పెందుర్తి మాజీ శాసన సభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ భేటీ అయ్యారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ నిత్యం పార్టీ క్యాడర్ కు అందుబాటులో ఉండాలని నియోజక వర్గంలో పార్టీ క్యాడర్ను అందరాని కలుపుకుంటూ ముందుకు సాగాలని మళ్లీ 2029 సార్వత్రిక ఎన్నికల్లో పెందుర్తి నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసే విధంగా పనిచేయాలని జగన్ మోహన్‌రెడ్డి తెలియజేశారు. నియోజవర్గంలో పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘించి పార్టీలో గొడవలు తెచ్చే కార్య క్రమాలు చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు అంటూ హెచ్చరిక జారీ చేయడం జరిగింది.

మరిడిమాంబ పండగ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-పరవాడ : మండలంలో రావాడ పంచాయితీ పరిధి బొట్టవానిపాలెంలో ఈనెల 13న గ్రామదేవత మరిడిమాంబ అమ్మవారి పండగ జరుగనుంది. మంగళవారం అమ్మవారి పండగ వాల్ పోస్టర్ను ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు వియ్యపు చిన్న, మాజీ ఎంపీటీసీ సారిపల్లి జోగునాయుడు, కూటమి నాయకులు బుగిడి రామగోవిందరావు, నగిరెడ్డి చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

నాటు సారా, నల్ల బెల్లం పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులు

విశాలాంధ్ర-చోడవరం : చోడవరం ఐటిఐ కాలనీ రోడ్డులో నాటు సారా నల్ల బెల్లం ను ఎక్సైజ్ పోలీసులు మంగళవారం పట్టుకున్నారు ఎక్సైజ్ దీనిపై ఎక్సైజ్ అధికారులు తెలియజేసిన వివరాలు ప్రకారం ముందస్తు సమాచారం మేరకు ఐటిఐ కాలనీ రోడ్ వద్ద రూటు వాచ్ చేస్తుండగా, ఇద్దరు వ్యక్తులు హేంద్రా సురేష్, సిమ్మ శ్రీనివాసరావు, కృష్ణ రాయుడు పేట గ్రామం వేపాడ మండలం విజయనగరం జిల్లా నుండి 40 లీటర్ల నాటు సారాయిని స్కూటీపై తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. వారిద్దరిని అరెస్టు చేసి స్కూటీని మరియు నాటు సారాయిని సీజ్ చేసినట్లు తెలిపారు అలాగే నాటు సారా తయారీకి బెల్లం సప్లై చేసినటువంటి ఎడ్ల సత్యనారాయణ, ఎడ్లవాని పాలెం గ్రామం, కే కోటపాడు మండలం వారిని అరెస్టు చేసి వారి వద్ద నుండి 2249 కేజీ ల నల్లబెల్లము, 25 కేజీల అమోనియా సీజ్ చేసామన్నారు. నాటు సారాయి తయారీకి మరియు రవాణాకు సహకరించిన కక్కల రాము, కృష్ణ రాయుడుపేట వేపాడ మండలం విజయనగరం జిల్లా వారిని అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ కేసులో ఐటిఐ కాలనీకి చెందిన అప్పలరాజు మరియు అప్పారావు లను త్వరలో అరెస్టు చేసి జైలుకు పంపిస్తామని, ఇంకా ఈ కేసును పూర్తి విచారణ జరిపి ఈ కేసుకు సంబంధం ఉన్న వారందరినీ అరెస్టు చేసి జైలుకు పంపిస్తామని తెలియజేశారు. ఈ దాడుల్లో స్టేషన్ హనుమంతరావు సిబ్బంది పాల్గొన్నారు.

జాతర ఏర్పాట్లను పరిశీలించిన డిఐజి గోపీనాథ్ జెట్టి

విశాలాంధ్ర-అచ్యుతాపురం : పూడిమడక మాఘపౌర్ణమి జాతర ఏర్పాట్లను డిఐజి గోపినాథ్ జెట్టి మంగళవారం పరిశీలించారు. జాతర జరిగే సముద్రతీరగా ప్రాంతాన్ని పరిశీలించి మాఘ స్నానానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఆసౌకర్యం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. డిఐజి వెంట ఎస్పీ తుహీన్ సిన్హా సీఐ గణేష్, స్థానిక నాయకులు మేరుగు ప్రవీణ్ కుమార్, పోలవరపు పారునాయుడు, సూరాడ ధనరాజు, అధికారులు తదితరులు ఉన్నారు.

సముద్ర ఉద్రిక్తత వలన భక్తులు పూడిమడక వెళ్ళాలి

విశాలాంధ్ర-రాంబిల్లి : మాఘ పౌర్ణమి సందర్భంగా మంగళవారం సాయంత్రం రాంబిల్లి సముద్ర తీరప్రాంతాన్ని సిఐ నర్సింహరావు, తాశీల్దార్ శ్రీనివాసరావులు పరిశీలించారు. బుధవారం మాఘ పౌర్ణమి స్నానాలకు అధిక సంఖ్యలో భక్తులు రానున్నారు. కానీ సముద్రంలో అలల ఉధృతి ఎక్కువగా ఉండటంతో రాంబిల్లిలో పౌర్ణమి స్నానాలు ఆచరించడానికి వచ్చే భక్తులు పూడిమడక సముద్రానికి వెళ్లాలని రాంబిల్లి సిఐ నర్సింహరావు, తాశీల్దార్ శ్రీనివాసరావులు సూచించారు. వీరితో పాటూ ఆర్ ఐ రవి కుమార్, విఆర్వోలు ఉన్నారు.

గాయపడ్డ జనసైనికుడికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-పరవాడ : మండలంలోని పెదముషిడివాడ గ్రామానికి చెందిన బలిరెడ్డి బాబి అనే జన సైనికుడు అగనంపూడి వద్ద సోమవారం రోడ్డు ప్రమాదాన్ని గురయ్యాడు. ఈ ప్రమాదంలో బాబికి స్వల్ప గాయాలయ్యాయి. మంగళవారం జనసేన నాయకులు బలిరెడ్డి అప్పారావు, కరణం నర్సింగరావు(కె.ఎస్.ఆర్), బొండా అచ్చిబాబు, గొంతిన నాగేశ్వర్ బాబిని పరామర్శించి అతనికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా కరణం నర్సింగరావు (కె.ఎస్.ఆర్) వైద్య ఖర్చుల నిమిత్తం బాబీకి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. వీరి వెంట స్థానిక జనసేన నాయకులు, జన సైనికులు ఉన్నారు.

గౌరీ శంకరా ఫిషర్ మెన్ సొసైటీ అధ్యక్షుడిగా బేరా శివాజీ

విశాలాంధ్ర-చోడవరం : చోడవరంలోని శ్రీగౌరీ శంకర ఫిషర్ మెన్ కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడిగా బేరా శివాజీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సొసైటీ లోనే 207 మంది సభ్యులకు 188 మంది హాజరైనట్లు ఎన్నికల అధికారులు తెలియజేశారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా బేరా శివాజీ, ఉపాధ్యక్షుడిగా బేరా వెంకటరావు డైరెక్టర్లుగా ఇంటి వీరబాబు, మురమర్ల రాము, యింటి శంకర రావు, బేరా శ్రీను, వాసపల్లి దేముల్లు వున్నారు.

ఎం.కోడూరు మోదమ్మకు కేజీన్నర వెండి సింహాలు విరాళం

విశాలాంధ్ర-వి.మాడుగుల : మాడుగుల మండలం ఎం.కోడూరు గ్రామ దేవత శ్రీమోదకొండమ్మ అమ్మవారికి జాలంపల్లికి చెందినగొర్లి శ్రీనివాసరావు, కొండాజీ దంపతుల కుమారుడు అనుదీప్, శ్రీలత దంపతులు, దిలీప్, శేషు దంపతులు కలిసి అరకేజీ వెండిని, అలాగే ఎం.కోడూరు గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎస్సై పోతిన వెంకటరమణ, త్రివేణి దంపతుల కుమార్తెలు లక్ష్మీప్రసన్న, సౌజన్య పావు కేజీ వెండి, గ్రామానికి చెందిన కొప్పిశెట్టి రాజ్ కుమార్, లక్ష్మీ దంపతులు అరకేజీ వెండిని విరాళంగా ఇవ్వడంతో వాటి ద్వారా సింహం బొమ్మలు తయారు చేయించి అమ్మవారికి మంగళవారం అలంకరణ నిమిత్తం ఆలయ చైర్మన్, సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావుకు విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ముమ్మిన రమణబాబు, కోపరేటివ్ మాజీ అధ్యక్షులు పడాల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించడం ద్వారా మరణాలను నివారించవచ్చు : ఏపీఎం బాలరాజు

విశాలాంధ్ర-మునగపాక : క్యాన్సర్ను ముందుగానే గుర్తించడం ద్వారా మరణాలను నివారించవచ్చునని ఏపీఎం బాలరాజు తెలిపారు.మండలంలో గణపర్తి గ్రామంలో క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ అంటువ్యాధి కాదని, దానిని తొలి దశలో తెలుసుకుంటే నివారణ సాధ్యమని అన్నారు.ప్లాస్టిక్ వినియోగం తగ్గించి, క్యాన్సర్ను నియంత్రించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ సిబ్బంది, వెలుగు సీసీలు బి.రామకృష్ణ, నిర్మల, వీవోఏలు, పలు గ్రామ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

మార్చి 6-9 తేదీల్లో 'ఇండియా వుడ్-2025'

విశాలాంధ్ర/విశాఖపట్నం: అగ్రగామి వృత్తిపనులు, ఫర్నిచర్ తయారీ ప్రదర్శన 'ఇండియావుడ్ 2025' మార్చి 6-9 తేదీలలో న్యూఢిల్లీ ఎన్‌సీఆర్ గ్రేటర్ నోయిడాలోని ఇండియా ఎక్స్‌పో మార్కెట్ అండ్ సెంటర్ (ఐఈఎంఎల్)లో జరుగుతుంది. న్యూరెమ్‌బర్గ్‌మెస్సెస్ ప్రపంచ వ్యాప్త వృత్తి పనుల పోర్ట్‌ఫోలియోలో భాగమైన ఈ ప్రత్యేకమైన మైల్‌స్టోన్ ఎడిషన్, ఇండియాను ఒక తయారీ శక్తిగా, వృత్తిపనులు, ఫర్నిచర్ రంగంలో ఒక ముఖ్యమైన ప్రపంచ నాయకుడిగా వెలుగుచూస్తున్న దిశగా ప్రతిబింబిస్తుంది. ఇండియావుడ్ తన ప్రారంభం నుండి వృత్తిపనుల, ఫర్నిచర్ తయారీ రంగాల విస్తరణలో కీలకపాత్ర పోషించింది. ప్రొడ్యూసర్లు, సరఫరాదారులు, సాంకేతిక నిపుణులు, వృత్తిపరిశ్రమ ప్రొఫెషనల్స్‌ను ఒక వేదికపైకి తీసుకువస్తున్న ఈ ప్రదర్శన గత రెండున్నర దశాబ్దాల్లో సాంకేతిక అభివృద్ధులు, సస్టైనబుల్ ప్రాక్టీసెస్, ప్రపంచస్థాయి సహకారాలను పునరుద్ధరించింది. ప్రస్తుతం ప్రపంచంలో మొదటి ఐదు ఫర్నిచర్ తయారీదారులలో భారత్ ఒకటిగా ఉందని, ఫర్నిచర్ ఎగుమతులు 20% పెరుగుతున్నట్లు నివేదికలు సూచిస్తున్నాయి.

గ్రామ సంఘాల ఆడిట్‌లో బయటపడ్డ నిధుల అవకతవకలు..!

- కెనరాబ్యాంక్ పరిధిలో గ్రామ సంఘాలు ఉమ్మడి నిధులు గోల్ మాల్..!!
- వార్తా కథనాలపై స్పందించని అధికారుల తీరుపై ప్రజా సంఘాలు ఆగ్రహం

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట : మండలంలోని రాజాం కెనరా బ్యాంక్ పరిధిలో గ్రామ సంఘాలు ఆడిట్‌లో నిధుల అవకతవకలు పాల్పడినట్లు గ్రామ సంఘాలు ఉమ్మడి నిధులు గోల్‌మాల్ జరిగినట్లు ఊహగానాలు వినిపిస్తున్నాయి. రాజాం కెనరా బ్యాంక్ పరిధిలో సుమారు మూడు వందలు డ్వాక్రా స్వయం సహాయక సంఘాలు కొనసాగుతున్నాయి. ఈ సంఘాలు (ఐకేపీ వెలుగు) నిర్వహణ గ్రామ వీవోఏ ల ద్వారా,ఒక సంఘానికి సి.ఏ, కి నెలకు 10 వేలు రూపాయలు గౌరవ వేతనం తీసుకుంటున్నారు. గ్రామాల్లో స్వయం సహాయక సంఘాల్లో నిధులు రికార్డ్ అంతా వీరే నిర్వహించడం జరుగుతుంది. బ్యాంకులు ఇచ్చే రుణానికి వీరు, ఒక్కొక్క రుణానికి ఒక్కొక్క విధంగా కమిషన్ తీసుకుంటున్నట్లు బాహాటంగానే ఆరోపణలు వినబడుతున్నాయి. 5 లక్షలు రూపాయలు బ్యాంక్ ఋణం మంజూరు చేస్తే వీవోఏ తీర్మానం వ్రాయడానికి ఒక్కో సంఘం నుండి 2 వేలు నుండి 3 వేలు రూపాయలు వరకు లంచం వసూల్ చేస్తున్నట్లు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. దీనిపై డ్వాక్రా మహిళలు ఎవరైనా ప్రశ్నిస్తే వారిని గ్రూప్ నుండి తొలిగిస్తామని లోన్లు రాకుండా చేస్తామని భయానికి గురిచేస్తున్నారు. అంతే కాకుండా గ్రామీణ ప్రాంతం లో ఉన్న డ్వాక్రా సంఘాలు కు ఒక్కొక్క సంఘము, సర్ఫ్ డిపార్ట్మెంట్ 5 లక్షలు తక్కువ వడ్డీ తో ఋణం మంజూరు చేస్తుండడంతో ఈ ఋణం పొందాలి అంటే వీవోఏ గ్రామ సంఘము తీర్మానం చేయాలి దీని కోసం షేర్ క్యాపిటల్ రూ. 7200 చెల్లించాలి. అలాగే 50 వేలు రూపాయలు ఒక్క సభ్యురాలు లోను పొందితే నెలకు 2500 చొప్పున అలా 23 వాయిదాలు చెల్లించాలి ఇక్కడే అసలైన మోసం జరుగుతుంది. ఒక వాయిదా సిఏ లు అదనంగా కట్టించి, లోను వాయిదాలు పూర్తి అయిన తరువాత, ఆ వాయిదా సొమ్మును ఐకేపీ వెలుగులో పనిచేస్తున్న సిసిలు, ఏపీఎంకు ముట్ట చెబుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నియమాల ప్రకారం ఐదు సంవత్సరాలదాటి సిఏ లను ఉన్నవారిని తొలిగించి కొత్త వారిని నియమించా లని నిబంధనలు ఉన్నప్పటికి అది కార్యరూపం దాల్చటం లేదు. అలాగే వీవోఏ గ్రామ సంఘము అధ్యక్షులుగా, సభ్యులను సమీప బంధువులును నియమించు కొని నిధులు స్వాహా సులువుగా జరుగుతుంది. అయితే గత వారం రోజులు నుండి గ్రామ సంఘాలు రుణాలు, తదితర రికార్డ్‌లు పైసోషల్ ఆడిట్ చేపడుతున్నారని ఈ ఆడిట్ లో సిఏ, బంధువులు ద్వారా ఆడిట్ చేస్తుండడం పై నిధుల అవకతవకల పట్ల పలు అనుమానాలకు బలం చేకూరుతుంది. రాజాం బ్యాంక్ పరిధిలో 10 మంది సిఏ, లు ఉన్నారు. వీరి ద్వారా సంఘాలు పురోగతి సాధించడం కంటే అవినీతి ఎక్కువగా జరిగిందని చెప్పక తప్పదు. ఇటీవల చోడవరం మండలం గోవాడ లో స్త్రీ నిధి నిధులు సుమారు రూ. 50 లక్షలు రూపాయలు స్వాహా అయినట్లు పలు వార్తాపత్రికలలో వచ్చినప్పటి నుంచి బుచ్చయ్యపేట ఐకేపీ సిబ్బంది ముందు జాగ్రత్త చర్యగా గత రెండు నెలలు నుండి అవకతవకలకు గురైన పలు రికార్డులును చేర్పులు, మార్పులు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ నిధుల గోల్‌మాల్‌పై స్థానిక ఏపీఎం రాజబాబు ను విశాలాంధ్ర మండల ప్రతినిధి వివరణ కోరగా నిధులు అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయని తాను పాత సిసిలు ఇంకా గత మూడు నెలలు అవుతున్న రికార్డు అప్పగించలేదని చెబుతూ కాల క్షేపం చేస్తున్నారు. తాను 3 నెలలు క్రితం నూతనంగా బదిలీ పై వచ్చానని గతంలో ఇక్కడ పనిచేసిన ఏపీవో నుండి పూర్తి సమాచారం సేకరించి వివరాలు తెలియపరుస్తానని కాలయాపన చేసేస్తున్నారు. నిధులు గోల్ మాల్ పై సత్వరమే విచారణ చేపట్టి బాధిత సంఘాల సభ్యులకు న్యాయం జరిగే విధంగా జిల్లా డిఆర్డిఏ ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని ప్రజాసంఘాలు కోరుతున్నాయి. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని అంటున్నారు.

యలమంచిలిలో ఘంటసాల వర్ధంతి

విశాలాంధ్ర-యలమంచిలి : పట్టణంలోని శ్రీ ఘంటసాల కల్చర్ అసోసియేషన్ అధ్యక్షులు ఆడారి పూరి జగన్నాథ్ అధ్యక్షతన ఘంటసాల వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా అధ్యక్షులు బొదేపు గోవింద్, చార్టెడ్ అకౌంట్ డెంట్ బంగారు శెట్టి చేతుల మీదగా జ్యోతి ప్రజ్వలన చేశారు. తదుపరి పూలమాల వేశారు వారు ఘంటసాల గానమృతాన్ని వారి సేవలను కోనియాడరు. ఈ కార్యక్రమంలో పెన్షన్స్ సంఘం అధ్యక్షుడు సోమేశ్వరరావు, బంగారు వర్తక సంఘం అధ్యక్షుడు సున్నం నాగేశ్వరరావు, వాకర్స్ క్లబ్ ఉపాధ్యక్షులు మడగల సత్యనారాయణ, పౌర సేవా సంఘం సభ్యులు పాపారావు, విశ్రాంతి ఉద్యోగుల సంఘం ప్రతినిధి తాతారావు, వనం నాగేశ్వరరావు, గాయకుడు సాంబశివరావు, వి.ఆనంద్ గ్రంథాలయధికారి తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు

విశాలాంధ్ర-పాయకరావుపేట : పాయకరావుపేట పట్టణంలో నేరాలు, అసాంఘిక కార్యక్రమాలు, రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్న ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు సీ.ఐ. జి.అప్పన్న తెలిపారు. పాయకరావుపేటలో ఇప్పటికే పలు ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొత్తగా 20 ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటు వలన నేరాలు నివారించడంతోపాటు, నేరం జరిగిన తర్వాత దర్యాప్తు త్వరితగతిన పూర్తవుతుందని తెలిపారు. దీని ద్వారా బాధితులకు త్వరగా న్యాయం జరుగుతుందని అన్నారు. నేరాలు అదుపులో ఉంచేందుకు, సత్వర పరిష్కారానికి పాయకరావుపేట పట్టణంలో ఉన్న కార్యాలయాలు, దుకాణ యజమానులు ముందు భాగంలో స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని పోలీసులకు సహకరించాలని కోరారు.

మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గం ఏర్పాటు

విశాలాంధ్ర-పాయకరావుపేట : పాయకరావుపేట మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గం ఎన్నిక పాయకరావుపేటలో జరిగింది. పాస్టర్లు ఓబద్య, జాన్ డేవిడ్, పెద్దల ఆధ్వర్యంలో జరిగిన కార్యవర్గంలో అధ్యక్షులుగా ఎస్.జార్జి, ప్రెసిడెంట్‌గా పి.సామ్యూల్, సెక్రటరీగా జాన్ కాల్విన్ ఎన్నికయ్యారు. అలాగే ట్రెజరర్‌గా డి.సువార్త రాజు, వైస్ ప్రెసిడెంట్‌గా అనిల్ కుమార్, కమ్యూనికేషన్ సెక్రటరీలుగా విల్సన్, బి.సత్య కుమార్, జాయింట్ ట్రెజరర్‌గా టి.జోషి ఎన్నుకోబడ్డారు. సభ్యులుగా పి.ఇసాక్, టి.రత్నం మోజెస్, ముఖ్య సలహాదారులుగా ఎం.దానియేలు, ఆశీర్వాదం, సలహాదారులుగా జాన్ డేవిడ్, ఓబద్య, జె.చార్లెస్ ఫిన్నీ, ఏసురత్నం, రమేష్ ఎన్నుకోబడ్డ వారిలో ఉన్నారు. ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని పలువురు అభినందించారు.

నకిలీ రైతులను అరికట్టేందుకు 'ఫార్మర్ రిజిస్ట్రీ'

మండల వ్యవసాయ అధికారిని సుధారాణి

విశాలాంధ్ర-గొలుగొండ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నైతిలి రైతుల పాలు కాకుండా అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఫార్మర్ రిజిస్ట్రీ పథకాన్ని ప్రవేశపెట్టిందని మండల వ్యవసాయ అధికారిని సుధారాణి తెలిపారు రైతుల సంక్షేమ పథకాలు రైతులకు సక్రమంగా అందకపోగా నకిలీల పర్వం అవుతుందని ఆ అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు అర్హులకు లబ్ధి చేకూర్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఫార్మర్ రిజిస్ట్రీ అనే పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని వివరించారు ఒక విశిష్ట సంఖ్య నమోదు చేయాలని దీని ద్వారా ప్రతి రైతుకు నిర్దిష్ట సంఖ్య ఇవ్వాలని అన్నదాతలు వివరాలు నమోదు చేసే ప్రక్రియ చేపట్టడం జరుగుతుందన్నారు దీనిలో భాగంగా మండలం లో కూడా ప్రారంభించడం జరిగిందని తెలిపారు నిర్దేశించిన ఇంటర్నెట్ పోర్టల్ లో అన్నదాతలు ఆధార్ నెంబర్లు వేసి చర్యానికి అనుసంధానమైన మొబైల్ నెంబర్తో ఉపయోగించి ఈ యొక్క విశిష్ట సంఖ్యను కేటాయిస్తారన్నారు ప్రభుత్వ పథకాలు పరికరాలు రాయితీలు పొందడానికి అధికారికంగా ఈ నెంబరు ఉపయోగపడుతుందన్నారు ఈ విశిష్ట సంఖ్య ద్వారా అవసరమైన సమయాల్లో రైతులను గుర్తించడం జరుగుతుందని అర్హులైన రైతులకు గుర్తించడం జరుగుతుందన్నారు పంటల వేమ అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ మొదలైనవి రావాలంటే ఈ విశిష్ట సంఖ్య తప్పనిసరన్నారు పంట రుణాలు పొందేంది కూడా ఈ విశిష్ట సంఖ్య తప్పనిసరి అవుతుందని పట్టా భూమి కలిగి ఉన్న ప్రతి రైతు తమ యొక్క ఆధార్ కార్డు మొబైల్ నంబరు తీసుకొని రైతు సేవా కేంద్రాల్లో సిబ్బందిని సంప్రదించి నా ఎడల రైతు సమక్షంలోనే కంప్యూటర్లో డేటా వేసి మొబైల్ కి వచ్చిన ఓటీపీని వేసిన వెంటనే నమోదు ప్రక్రియ పూర్తయి ప్రత్యేక సంఖ్య వస్తుందని మండలంలో రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని సుధారాణి కోరారు.

అంకంపేట స్వదేశీ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నిక ఏకగ్రీవం

విశాలాంధ్ర-పాయకరావుపేట : అంకంపేట స్వదేశీ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నిక ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి, మత్స్య శాఖ అభివృద్ధి అధికారి టి.నాగమణి తెలిపారు. మొత్తం 43 మంది సభ్యులు ఉండగా 30 మంది హాజరైనట్లు తెలిపారు. ఇందులో 7గురు డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు తెలిపారు. సంఘం ప్రెసిడెంట్ గా పిట్ల అప్పారావు, వైస్ ప్రెసిడెంట్ గా దడాల మురళీకృష్ణ, డైరెక్టర్లుగా దడాల విజయ రామకృష్ణ, ఒడిసెల విష్ణు అనుసూరి రాజు, అనుసూరి అప్పలరాజు, కోట సూర్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు తెలిపారు. ఎన్నికైన వారికి నియామక పత్రాలు అందజేశారు. వి.ఎఫ్.ఏ.లు జె. పూర్ణిమ, పీ.ఎస్.వై. లహరి ఎన్నికల సహాయకులుగా వ్యవహరించారు. ఎన్నికైన వారిని పలువురు అభినందించారు.

వాడపాలెం సముద్ర తీరంలో యువత శ్రమ దానం

విశాలాంధ్ర-రాంబిల్లి : వాడపాలెం సముద్ర తీరం, పరిసర ప్రాంతాన్ని మంగళవారం శుభ్రం చేసే కార్యక్రమాన్ని వాడపాలెం గ్రామ యువత చేశారు.నేడు వాడపాలెం సముద్రంలో జరగబోయే మాఘా పౌర్ణమి సందర్భంగా తీర్థ మహోత్సవానికి,సముద్ర స్థానానికి వచ్చే భక్తులకు ఎవరికీ ఎటువంటి ఇబ్బంది కలగకుండా తీరంతో పాటుగా ఆ పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన వ్యర్థ పదార్థాలని తీసేసి,పరిశుభ్రం చేశారు. తీర్థానికి వచ్చే భక్తులు కూడా చెత్తలు ఎక్కడ పెడితే అక్కడ వేయకుండా డస్ట్ బిన్ లో వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత జగదీష్, సోమేశ్, వెంకటేష్, శివ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

దేవిపురంలో మహా మాఘి ఉత్సవాలకు ఏర్పాట్లు

విశాలాంధ్ర- సబ్బవరం : మండలంలోని దేవిపురం శ్రీ సహస్రాక్షి రాజరాజేశ్వరి దేవి పీఠంలో ఈనెల 12వ తేదీ మహా మాఘి ఉత్సవాలకు ఏర్పాట్లు చేసినట్లు దేవిపురం నిర్వాహకులు కందర్ప ప్రభాకర్ ,రమా తెలిపారు. మంగళవారం సాయంత్రం గురుమాత అనుజ్ఞ ప్రకారం వేదమంత్రాల నడుమ దేశ విదేశీ భక్తులందరూ కలిసి (ఇటీవల దేవిపురం నుండి ఒక బృందం మహాకుంభమేళా లో పవిత్ర స్నానాలకు ప్రయాగ రాజ్ వెళ్లి తీసుకు వచ్చిన)పవిత్ర గంగా నదీ సహిత ఇతర నదీజలాలతో, పంచ పల్లవాలతో మంత్రీకరించి కలశ స్థాపనా ప్రక్రియ ను పూర్తి చేశారు. బుధవారం ఉదయం 6 గంటల నుండి సహస్రాక్షి అమ్మవారికి, తదనంతరం 9 గంటల నుండి ఉత్సవ మూర్తుల సహా అందరు ఖడ్గ మలా మూర్తులకు ఏక కాలంలో సుగంధ జల సహిత పంచామృతాభిషేకాలు జరుగుతాయని తెలిపారు. దేశ విదేశీ భక్తులు ఇందులో పాల్గోడానికి వచ్చి యున్నారని తెలిపారు. గురుమాత శ్రీమతి అన్నపూర్ణమ్మ సూచనను సారం ఏర్పాట్లన్నీ చురుకుగా సజావుగా జరిగుతున్నాయని దేవిపురం నిర్వాహకులు కందర్ప ప్రభాకర్ తెలియ జేశారు.అందరూ వచ్చి ఈ మహత్తర క్రతువులో ఉచితం గా పాల్గొని అమ్మవార్ల కటాక్షం పొంద వచ్చని గురుమాత తెలియ జేశారు.

ఏటిగైరంపేటలో ఘనంగా తలుపులమ్మ తల్లి పండగ

అధిక సంఖ్యలో తల్లిని దర్శించుకున్న భక్తులు

విశాలాంధ్ర-గొలుగొండ : మండలం ఏటిగైరంపేట ప్రజల ఆరాధ్య దైవం , కోరికలు తీర్చే కల్పవల్లి తలుపులమ్మ తల్లి పండగ మంగళవారం ఆలయ కమిటీ సభ్యులు నల్లబెల్లి స్వామి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామస్తులే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు తలుపులమ్మ తల్లిని ఉదయం నుండే దర్శించుకునేందుకు పోటీపడ్డారు. అనంతరం సాయంత్రం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, తో పాటు మందుకొండి సామాగ్రితో, తీన్మార్ డాన్సులు, శక్తి వేషాలతో పలువురిని అకట్టుకున్నాయి. ఈ సందర్భంగా నల్లబెల్లి స్వామి మాట్లాడుతూ ప్రతి యాడది ఇదేవిధంగా అత్యంత వైభవంగా అమ్మవారి జాతర మహోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని దానిలో భాగంగానే ఈ ఏడాది కూడా నిర్వహించామని తెలిపారు.

క్యాన్సర్‌పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

ఐసిడిఎస్ పిఓ గౌరీ

విశాలాంధ్ర-గొలుగొండ : క్యాన్సర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని క్యాన్సర్ వ్యాధిపై ఎలాంటి ఆందోళన చెంద కుండా ధైర్యంగా ఎదుర్కోవాలని ఐసిడిఎస్ పిఓ గౌరీ పేర్కొన్నారు మంగళవారం గొలుగొండ మండలం మేజర్ పంచాయతీ ఏఎల్ పురం గ్రామంలో క్యాన్సర్ పై అవగాహన నిర్వహించారు గౌరీ మాట్లాడుతూ క్యాన్సర్ను ఆదుల్లోనే గుర్తించడం ద్వారా వేగవంతంగా నయం చేసుకోవచ్చని చెప్పారు. క్యాన్సర్ పై అవగాహన తెచ్చుకొని అనుమానం వచ్చినట్లయితే డాక్టర్లను సంప్రదించాలని ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో మండల ఏటీఎం కరుణానిధి సూపర్వైజర్ సత్య వైద్య సిబ్బంది అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన గండి రవికుమార్

విశాలాంధ్ర- సబ్బవరం: తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైస్ జగన్మోహన్ రెడ్డిని పెందుర్తి నియోజకవర్గం వైస్సార్సీపీ నాయకులు గండి రవికుమార్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ఆయన దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. నియోజక వర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ నిత్యం పార్టీ కార్యకర్తలకు నాయకులకు ప్రజలకు అండగా ఉండాలని ప్రజలు తరుపున ప్రభుత్వం పై పోరాడుతూ ఉంటూ నియోజకవర్గంలో ముందుకు సాగాలని వైయస్ జగన్మోహన్ రెడ్డి తెలియజేసారు అయన వెంట సబ్బవరం మండలం వైస్సార్సీపీ యువజన విభాగం అధ్యక్షులు యడ్ల నాయుడు, మొగలిపురం ఉప సర్పంచ్ సిరపరపు వాసు, కరక రాము, గురి శ్రీనివాస్, గోతిరెడ్డి వంశీ ఉన్నారు.

లో-ఓల్టేజ్ సమస్యను తీర్చాలి

విశాలాంధ్ర-పరవాడ : మండలంలోని నాయుడుపాలెం పంచాయతీలో లో-ఓల్టేజీ సమస్య ఉందని రైతులు ఆరోపిస్తున్నారు. విద్యుత్ సరఫరాలో తరచూ వోల్టేజీ సమస్య తలెత్తి చాలా ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. ఈ లోఓల్టేజ్‌తో ఇళ్ళల్లోని ఫ్రిడ్జ్‌లు, కూలర్లు, బల్బులు, ఫ్యాన్‌లు తదితర పరికరాలు పాడైపోవడమే కాకుండా మోటార్లు పని చేయక రైతాంగం కూడా అనేక ఇబ్బందులు పడుతోందని చెబుతున్నారు. ఓ పక్క విద్యుత్ కోతలు మరో పక్క లో-ఓల్టేజ్ సమస్యలు వెంటాడుతున్నాయని, ఈ కారణంగా తాగునీటికి అవస్థలు పడాల్సి వస్తోందని ఆరోపిస్తున్నారు. సమస్యపై విద్యుత్ అధికారులకు పలు మార్లు విన్నవించుకున్నా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమీపంలోని సింహాద్రి పవర్ ప్లాంట్ కు భూములిచ్చిన నిర్వాసిత గ్రామాలకే నాణ్యమైన విద్యుత్ అందక పోవడం బాధాకరమని, తక్షణమే అధికారుల స్పందించి పంచాయితీ ప్రజలను వెంటాడుతున్న లో-ఓల్టేజీ సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

శివాలయం నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర-సబ్బవరం : మండల కేంద్రంలోని శివాలయం నిర్మాణానికి సబ్బవరం గ్రామానికి చెందిన ఉసిరిగల రమేష్ శివాలయం నిర్మాణానికి రూ. 10,116 ఆర్థిక సహాయం మంగళవారం ఆలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఉసిరిగల రమేష్ కు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బర్ల రమణ, గెడ్డం కృష్ణ, దంగేటి నాని, దంగేటి ప్రకాష్, కోరాడ శ్రీనివాసరావు, ధనమిరెడ్డి శ్రీనివాసరావు, ముర్రి కనకరాజు ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దుర్గమ్మ ఆలయ వార్షికోత్సవం

విశాలాంధ్ర-నక్కపల్లి : మండలంలోని ఉపమాక లో దుర్గాదేవి అమ్మవారి ఆలయ పదవ వార్షికోత్సవం ఘనంగా జరిగింది ఈ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. పురహితులు ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ధర్మకర్త కొప్పిశెట్టి వెంకటరమణ ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. సామాజికవేత్త నవర నూకరాజు శర్మను ఆలయ కమిటీ పెద్దలు సత్కరించారు.

బందోబస్తు ఏర్పాట్లు పరిశీలన

విశాలాంధ్ర-నక్కపల్లి : మండలంలో మంగళవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నక్కపల్లి సిఐ కుమార్‌స్వామి పర్యవేక్షణలో తీర ప్రాంతాలైన రాజయ్యపేట బోయపాడు గ్రామాల్లో పౌర్ణమి సందర్భంగా అధిక సంఖ్యలో సముద్ర సాన్నాలకు వచ్చే వారికి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ కుమారస్వామి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మాఘ పౌర్ణమి సందర్భంగా సముద్ర స్నానాలకు వచ్చేవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సముద్రం ఒడ్డున మాత్రమే స్నానాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.